Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 11-11-42 * No. 200

315475

"సామ్రాజ్యవిచ్ఛిత్తు చూడ నేను ప్రధాని కాలేదు"

జిన్నా - సి. ఆర్. సంభాషణలు

నిన్నటితో ముగియుట

విలేఖరుల ప్రశ్నలకు
సి. ఆర్. వౌనం

(మా ప్రత్యేకప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 10:—

"మా సంభాషణలు ముగిసినవి. గురువారమునాడు 'నేను వెళ్లిపోవుచున్నాను.' అను మాటలు తప్ప నేటిరాత్రి జిన్నాగారి బస నుండి తిరిగివచ్చిన మీదట శ్రీ సి. రాజగోపాలాచారిగారు పత్రికా ప్రతినిధులతో మరేమియు చెప్పలేదు. నేటి సంభాషణలు రెండు గంటలకంటె తక్కువకాలమే జరిగెను. తన సంభాషణల విషయమై పత్రికల వారికి తెలియజేయుటకు జిన్నాగారు గూడ నిరాకరించిరి. సంభాషణలు పూర్తిగా భగ్నమైనవా, లేక ప్రస్తుతము ఆపుచేయబడినవా అను విషయమిప్పుడే చెప్పుటకష్టము. కాని జిన్నాగారిని సంతృప్తిపరచుటకు శ్రీ రాజగోపాలాచారిగారు చాలమారు మీద వెళ్లనిద్ధముగానుండినను, యింతవరకు యిరువురికి తుది ఒడంబడిక కుదురలేదని ఢిల్లీలో నభిప్రాయము ప్రబలియున్నది.

జిన్నా కోర్కె

మహమ్మదీయులు అధికసంఖ్యాకులుగా నున్న రాష్ట్రములలో పాకిస్థాను సమస్య నిర్ణయించుటకు మహమ్మదీయ జనవాక్యము మాత్రము కనుగొనవలెనుగాని, ఆరాష్ట్రములలోకల అన్యసంఘములవారి అభిప్రాయము కనుగొనరాదని జిన్నా పట్టుబట్టుచున్నట్లు తెలియుచున్నది. ఐననూ, ఆచారిగారు గావించిన కొన్నిసూచనలపై నాలోచించుటకు జిన్నాగారు వ్యవధికోరినయు, ఈ కారణముచేత, కనీసము మింకను కొంతవరకు తెరువబడియే యున్నదనియు తలంపబడుచున్నది. ఒక్క మాటమాత్రము నిజము. జిన్నాగారికిని, రాజగోపాలాచారిగారికిని ఒడంబడిక కుదురువరకు ఆచారిగారు తమసూచనల విషయమై యెట్టి ప్రయత్నములును జరుప వీలుండదు.

సంభాషణల ముగింపు

న్యూఢిల్లీ, నవంబరు 10:—

నేటి సాయంకాలము శ్రీ రాజగోపాలాచారిగారు రెండవసారి జిన్నాగారిని కలిసికొని రెండు గంటలసేపు మంతనాలాడిరి. జిన్నాగారితో సంభాషణలు సమాప్తమైనట్లును గురువారమునాడు ఢిల్లీనుండి బయలుదేరి పోవుచున్నట్లును ఆచారిగారు పత్రికా ప్రతినిధులతో చెప్పిరి.

ఆజాద్ ముస్లింబోర్డువారితో సి. ఆర్. సంభాషణ

శ్రీ రాజగోపాలాచారిగారు నేడు ఆజాద్ ముస్లిమ్ బోర్డు సభ్యులను కలిసికొని మాట్లాడిరి. (అ. ప్రె.)

ప్రభుత్వమువద్దకు లీగు రాయబారం

న్యూఢిల్లీ, నవంబరు 10:—

"హాజ్" యాత్రికులపై విధింపబడిన నియమములను తొలగింపవలెనని కోరుటకుగాను అ. భా. ముస్లిమ్‌లీగు కౌన్సిలుచే నిన్న ఎన్నుకొనబడియుండిన రాయబార వర్గమువారు ఇండియాప్రభుత్వ ఖండాంతర శాఖ సభ్యుడగు ఎమ్. ఎస్. అనీగారిని కలిసికొనిరి. మద్రాసువారగు అబ్దుల్ హమీద్ ఖానుగారు ఈ రాయబారవర్గ నాయకుడుగా నుండెను. సంభాషణల సమయమున న్యాయశాఖ సభ్యుడగు సర్. సుల్తాన్ అహమ్మద్‌గారుగూడ నుండిరి. రాయబార వర్గమువారు తమయెదుటనుంచిన సూచనలను సానుభూతితో విచారింపనీగారు వాగ్దానము గావించిరని తెలియుచున్నది. (అ. ప్రె.)

ట్యూనిసియాలో యుద్ధారంభము

ట్యూనిస్ జిబ్రాల్టరువంకకు అమెరికను సేనలు

ఆల్జీరియాలో ఓరన్ పట్టుపడినది

కసాబ్లాంకావద్ద ఫ్రెంచినౌకాదళ విధ్వంసము

బ్యూనాస్ ఎయిర్స్, నవంబరు 10:—

ట్యూనిసియాలో అమెరికను సేనలు ప్రవేశించి ముఖ్యపట్టణమగు ట్యూనిసువంకకును బిజర్టా నౌకాశ్రయమువంకకును శీఘ్రగతిని పురోగమనము సాగించుచున్నట్లు అర్జెంటైనా రేడియో చెప్పెను. ట్యూనిసియాను దాటగానే లిబియాలో ప్రవేశించవచ్చును.

లండను, నవంబరు 10:—

ఆల్జీరియాలో ఓరన్ నౌకాశ్రయము అమెరికనులవశమైనట్లు అమెరికను ప్రకటనలో కలదు.

మొరాకోలో సాఫీఫెడలా మెడియాలు తమచేతికి వచ్చినవనియు కసాబ్లాంకావద్ద ఫ్రెంచినౌకాదళము చాలావరకు ఓడింపబడినదనియు ఆ ప్రకటన తెలుపుచున్నది.

ట్యూనీసియా

బ్యూనస్ ఎయిర్స్, నవంబరు 10:—

అప్పుడే అమెరికను సేనలు ట్యూనీసియాలో ప్రవేశించుట గొప్ప విశేషము. ఇంతవరకు అక్కడ ఫ్రెంచి ప్రతిఘటనము యెక్కువగాలేదు.

ట్యూనీసియా ప్రాముఖ్యం

లండను, నవంబరు 10:—

ట్యూనీసియా, ఆల్జీరియాకు తూర్పున నున్నది. ట్యూనిసియా దాటుగానే లిబియాలో అమెరికనులు కాలుపెట్టవచ్చును. ఈజిప్టునుండి పడమరగా జర్మనుసేనలు లిబియాలోనికి పారిపోయినవి. బ్రిటిషు సేనలు వాటిని తరుముకొనుచు లిబియాలో ప్రవేశించెను. ట్యూనీసీయానుండి తూర్పుగా అమెరికను సేనలు కూడ లిబియాలో ప్రవేశించుచో, బ్రిటిషు అమెరికను సేనలమధ్య చిక్కి జర్మను సేనలు హతమై పోవును.

ఆల్జీరియా

ఓరాను పట్టువడుట

లండను, నవంబరు 10:—

ఆల్జీరియాలో ఓరన్ నౌకాశ్రయము తమవశమైనట్లు ఉత్తరాఫ్రికాపడమటిభాగములోని అమెరికను సైనిక కేంద్రమునుండి ప్రకటన వెలువడెను. యుద్ధ విరామపు షరతులకు ఓరన్‌లోని ఫ్రెంచిఅధికారులు ఒప్పుకొనక పోవుటవల్ల చివ్వరివరకు పోరాటము కొనసాగవలసి వచ్చెను. ఉత్తరాఫ్రికా పడమటి భాగములో ట్యూనీసియాలోని బిజర్టా నౌకాశ్రయము ప్రధానమగ్యము. దానితర్వాత ఎన్నదగినది ఓరన్ నౌకాశ్రయమే. ఇది ఫ్రెంచి ప్రతిఘటనమునకు కేంద్రముగానుండెను. ఇప్పుడది పడిపోవుట అమెరికనులకు లాభకరము. ఇచ్చటనున్న నాలుగు విమానాశ్రయములను స్వాధీనమైనవి. చివ్వరకు పట్టుపడిన విమానాశ్రయము లా సీనియా విమానాశ్రయము. జపానుపై విమానదాడులు జరిపిన అమెరికను విమానదళాధికారియగు మూలిటిల్‌గారిక్కడపనిచేయు అమెరికను విమానదళమునకు నాయకత్వము వహించిరి.

అమెరికను సేన ఓరన్‌పై ఆఖరుదాడిని ప్రారంభించినది, మంగళవారము ఉదయం, సోమవారం రాత్రి 12 గంటలకే అమెరికను సేన టాంకుదళముతో సహా ఈ పట్టణములో ప్రవేశించెను. తమసేనలు తూర్పునుండి పడమర నుండికూడ వచ్చి పట్టణమును ఒడిసిపట్టిన సంగతి నెలిసోకిన తర్వాతనే అమెరికను సర్వసేనాని యగు ఈసెన్‌హోవరుగారు తమ వారి కచ్చిత విజయము చేకూరినట్లు ప్రకటన చేసిరి.

విచీరేడియో ప్రకటన

పట్టణప్రవేశ మొనర్చుటతోపాటు అచ్చట మంగళవారం మధ్యాహ్నం అమెరికనులు సైనిక కేంద్రస్థానమునుకూడ ఏర్పాటు చేసికొన్నట్లు విచీ ఫ్రెంచి రేడియో తెలిపినది.

నాలుగు విమానాశ్రయములలోను చేరిన మిత్రమండలి విమానములను, బ్రిటిషు నౌకాదళమును అమెరికను కాల్బలములకు అండ్చుతముగా తోడ్పడెను.

అమెరికను సైనికులగల నావలు రాకుండ అడ్డుపెట్టు ఫ్రెంచి యుద్ధనావలను బ్రిటిషు నౌకాదళ మటకాయించి తరిమివేసెను. కన్నింగ్హాము గారి నాయకత్వమున బ్రిటిషు యుద్ధనావలు ప్రేల్చిన ఫిరంగిగుండ్లును వారివిమానములు వేసినబాంబులును ఫ్రెంచి యుద్ధనావలను చెల్లాచెదరుచేసినవి. పట్టణంలో సముద్రతీరమువద్ద ఫ్రెంచివారు చివరకు నలిపిన తిరుగుబాడిని అణచుటకు ఒక ప్రత్యేక అమెరికను సైనికదళము పంపబడెను.

ఓరన్ ప్రాముఖ్యము

ఓరన్‌పతనముతో, మధ్యధరాప్రాంతములో ఫ్రెంచి ప్రతిఘటనము అంతమొందినదనియే చెప్పవచ్చును మంగళవారము సాయంత్రము 8 గంటలైన తర్వాత ఓరన్‌లో ఒక్కగుండు శబ్దమైనను వినబడలేదు. ఇప్పుడు పట్టణములో సర్వము శాంతముగా నున్నది. సముద్రతీరమున గల సాంటాక్రుజ్ కోటలో అమెరికను సైనికులున్నారు.

ఆల్జీరియర్సులో ప్రశాంతి

యుద్ధ విరామానంతరము ఆల్జీయర్సునగరము ప్రశాంతముగా నున్నది. 16 గంటల కన్న అక్కడ ఎక్కువసేపు యుద్ధము జరుగలేదు. అమెరికను సైనికులకు ప్రజలు ఘనమైన స్వాగతమొసగిరి. రెండు జర్మను విమానములు సేలకూలినపుడు చప్పట్లు చరచుచు తమ్మోఆమోదము పెల్లడించిరి. వేలకొలది అమెరికను సైనికులు నగరములో పోలీసుధర్మములను నిర్వర్తించుచున్నారు. జర్మనులను ఇటాలియనులను ఖైదీలుగా పట్టుకొనుచున్నారు.

ఆల్జీయర్సులో ఫ్రెంచివిమాన సంరంభం చాలా ఎక్కువగా నుండెననియు అమెరికను యుద్ధనావలు ఆరును సైనికులనావలు నాలుగును మునిగిపోయెననియు జర్మనులు బయటపెట్టుచున్న వార్తలన్నియు అబద్ధము లని అమెరికను సైనికాధికారి తెలియబరచెను.

అమెరికనుల నష్టము చాలా స్వల్పము.

బోనావై బాంబులు

ట్యూనిసు సరిహద్దుకు 50 మైళ్ల దూరంలో ఆల్జీరియాలో నున్న బోనా లో తమ స్థావరములపై బాంబులవర్షము కురిసినట్లు విచీ ఫ్రెంచి ప్రకటన ఒప్పుకొన్నది.

మధ్యప్రాచ్యములో యుద్ధము ఆగిపోవునా?

లండను, నవంబరు 10:—

ఉత్తరాఫ్రికా గురించి ఒక ముఖ్యమైన ప్రకటన నేడు బుధవారము లండనులో, వాషింగటనులో ఒకేసారి చేయబడునని డెయిలీమెయిలు రాజకీయ విలేఖరి తెలుపుచున్నాడు. అక్కడ యుద్ధము యే నిమిషమైనను ఆగిపోయేసూచనలు అనేకము గనిపించుచున్నట్లు ఆయన దెల్పెను.

అస్సాంలో పడగొట్టబడిన జపాను విమానాలు

ఢిల్లీ, నవంబరు 10:—

అక్టోబరు 25, 26, 28 తేదీల యందు అస్సాంరాష్ట్రంలో ఈశాన్యభాగమందున్న విమానాశ్రయములమీదకు జపానువిమానాలు దాడి వెడలి నప్పుడు 7 జపానువిమానాలు పడగొట్టబడినవని మొదట ప్రకటింపబడెను. కాని యిప్పుడు ఆ సమీపప్రాంతారణ్యములలో పడుకగా, మరొక 13 జపానువిమాన శిథిల శేషములు పడియున్నవి. ఇవి గాక ఇంకా ఒకటి రెండు జపానువిమానాలు తిరిగి స్వస్థానములకు చేరియుండలేదని తోచుచున్నది' అని భారతీయసైనికాధికారులు ప్రకటించిరి.

మొరాకో

మొరాకోలో సాఫీఫెడలా మెడియా మాషీనులను, ఫ్రాము, చట్టుగ్రిని, పురోగమనము సాగించుచున్నట్లు అమెరికను ప్రకటన తెలిపెను.

కసాబ్లాంకావద్ద పరిస్థితులు

కసాబ్లాంకావద్ద ఇంకను నౌకాయుద్ధము ముగియలేదు. బాంబుదెబ్బలు తినిన 35 వేలటన్నుల ఫ్రెంచియుద్ధనావ యగు జీన్ బార్టు ఇంకను మండుచున్నే యున్నది. ఫ్రెంచి నౌకాదళ తీవ్రప్రతిఘటనమును తుదముట్టించుటకు అడ్మిరల్ హ్యూవిట్ గారు బలమైన అమెరికను నౌకాదళమును విమాన బలమును తెచ్చిరి. ఫ్రెంచి డిస్ట్రాయర్లును ఫ్రెంచి క్రూయిజరును ధ్వంసమయ్యెను.

అమెరికను సైనికులను తెచ్చిన నావలు దిగకుండ అడ్డుపెట్టుచున్న ఫ్రెంచి నౌకాదళమునకు కోలలు కీకినట్లైనదని చెప్పవచ్చును. నావలలో వచ్చిన అమెరికనుసేన నిర్విఘ్నముగా నగరసమీపమున దిగినది.

ఆల్జీరియాకు గిరాడ్‌గారి రాక

లండను, నవంబరు 10:—

ట్యూనిసియాలోని (విచీ) ఫ్రెంచి రెసిడెంటు-జనరలు అగు అడ్మిరల్ ఈస్టైవా గారు సెటిఫు వచ్చిరి. సెటిఫ్ ఇప్పుడు అమెరికనుల చేతిలో నున్నది. ట్యూనిసియాలో యుద్ధము విరమించుచు ఒడంబడిక చేసికొను నిమిత్తమే, ఈస్టైవాగారు వచ్చియుండవచ్చును. వారి రాకయొక్క కారణము సరిగా బయటపడలేదు.

జర్మనుల నెలనుండి తప్పించుకొని బ్రిటనుకు పారిపోయి వచ్చిన ఫ్రెంచి సేనానియగు హెన్రీ గిరాడ్‌గారి రిప్పుడు ఆల్జీరియాకు లెప్పింపబడిరి. ఈ ప్రాంతములలో సేనానిగా పనిచేసి యుండుటవల్ల ఇచ్చట వారికి గల పలుకుబడి అమోఘము. ఇచ్చటి విచీ ఫ్రెంచిసేనల నన్నిటిని మిత్రమండలి పైపుకు త్రిప్పివేయుట వీరి సంకల్పము. తదనంతరము వీరిచ్చట మిత్రమండలి కనుకూలముగ ఫ్రెంచి ప్రభుత్వమును ఏర్పరుపగలరు. ఈ ప్రాంతములకు అమెరికను సర్వసేనానియగు ఈసెన్‌హోవరుగారు గిరాడ్‌గారికి తాము బాసటగా నున్నట్లు ప్రకటించిరి

లండను మేయరు వార్షికసభలో చర్చిలుప్రకటన

ఉత్తరాఫ్రికా దండయాత్ర ఉద్దేశ వివరణ

యుద్ధంలో నూతనాశ్వాసం ప్రారంభమైనది

లండన్, నవంబరు 11:—

లార్డు మేయరుగారి సాంవత్సరిక విందు సందర్భంలో నిన్న బ్రిటిషు ప్రధానామాత్యుడు చర్చిల్ గారు ఉత్తరాఫ్రికాయందు అమెరికా సంయుక్తరాష్ట్రసేనల విజయాన్నిగురించి మాట్లాడుతూ "ఈ మహాసంరంభాన్ని నిర్వహించినవాడు అధ్యక్షుడు రూజ్వెల్టు. ఆతనికుడిభుజమై సహోద్యోగిగా పనిచేసినవాడను నేను" అని అన్నారు. ఉత్తరాఫ్రికాలోగాని ప్రపంచమందలి మరే యితర ప్రాంతంలోగాని రాజ్యసంపాదనోద్దేశం బ్రిటనకు లేనేలేదంటూ చర్చిల్‌గారిలా ప్రకటించారు: "మా కున్నదానిని మాత్రం మేము నిలబెట్టుకొని తీరుతాము బ్రిటిషు సామ్రాజ్యంయొక్క అపరకర్మను చేయించటానికికాదు నేను ప్రధానామాత్యపదవి నాక్రమించింది."

చర్చిల్ గారు మాన్షన్ భవనానికి రాగానే హర్షధ్వానాలు చెలరేగినవి.

చర్చిల్ గారు ఇంకను ఇలామాట్లాడారు:— "మనయుద్ధాల్లో అనేకసంఘటనలు మనకువిరుద్ధంగానే వుండటం వాడుక. కాని, చివరకి పర్యవసానంమాత్రం మనకు అనుకూలంగానే వుంటుంది. గత ఐరోపాసంగ్రామంలో కడవరకు మనపని ఏటికెదురీతగానే వుంటూ వచ్చింది. ఈ యుద్ధంలోకంటె విపరీతమైన నష్టాలు అనేకం గతసంగ్రామంలో మనం అనుభవించాం. నెత్తురూ, కన్నీళ్లూ, శ్రమా, చెమటతప్ప మరొకదానిని ఇదివరలో మీకు నేనెన్నడూ వాగ్దానం చెయ్యలేదు. ఐతే, ఇప్పుడు మాత్రం మనకు కలిగిన అనుభవం నూతనమైనది- ఎన్నదగిన, నిశ్చయమైన విజయం మనకు లభించింది.

ఈజిప్టులో విజయం

రోమెల్‌యొక్క సైన్యము ఓడిపోయి పలాయనం చిత్తగించింది. పోరాడగలశక్తి లేకుండా చితకకొట్టబడినది. ఎక్కడగనక దెబ్బతీస్తే శత్రువు కోలుకోలేకుండా పోతాడో అట్లాంటిచోట దెబ్బకొట్టి శత్రువుయొక్క సాయుధబలాన్ని సంహరించే ఏకైక వుద్దేశంతో ఈ యుద్ధం నిర్వహించబడ్డది. భారత సైన్యాలు, ఫ్రెంచిసైన్యాలు, గ్రీకులు, జకోస్లావేకియులు యావన్మంది తమతమ విధులు చక్కగా నిర్వర్తించారు. అమెరికనులు ఆకాశంమీద అమూల్యమైన సహాయం చేశారు. ఐనా, యుద్ధం యావత్తూ ఒక నైపున కేవలం బ్రిటిషువారూ, అధినివేశాలవారిచేతా రెండవనైపు జర్మనులచేతా జరిగింది. యుద్ధం అతిథిమణంగానూ భయంకరంగానూ మహాఘోరంగానూ జరిగింది. విమానాలూ, టాంకులూ, ఫిరంగులూ మొదలైన ఏ ఆయుధాలచాత నైతే జర్మనులు అనేక దేశాలను ఓడించారో అవే ఆయుధాలబలంతో జర్మనులను మనం ఓడించగలిగాం.

కొత్త ఆశ్వాస ప్రారంభం

ఇంతటితో ఈ సంరంభం ముగియలేదు. అసలు ముగింపు ప్రారంభింపబడనే లేదు. కాని మొదటి ప్రకరణంమాత్రం ముగిసింది. (హర్షధ్వనులు). నిర్దాక్షిణ్యంగా ఇతరులపై తాము ఏ విమానబలాధిక్యతనైతే ప్రయోగించారో, అట్టి బలప్రయోగాన్ని ఇకముందు నాజీలు నవిమాడగలరు. బ్రిటిషువారి టాంకుదెబ్బలకును, విమానదాడులకును తట్టుకొనలేక అసంఖ్యాకములైన జర్మను శకటాలు సముద్రతీరపుగోడ్డుమీదుగా బడి బ్రతుకుజీవుడా అని పరుగెత్తిపారిపోయిన సంగతి చదివినప్పుడు, జర్మను దౌర్జన్యం వల్ల ఫ్రాన్స్, ఫ్లాండర్స్ రోజ్లపై ప్రాణాలకోసం పరుగులిడిన నిస్సహాయులను శరణార్థులు జ్ఞాపకం వచ్చారు. ఇదివరకు జరిగిన దురంతాలన్నిటికీ, యిది తగిన ప్రతీకారమనే నేను నమ్ముతున్నాను. ఈజిప్టు రణం సంబంధించినంతవరకు, యింతవరకు లభించిన విజయం అంతిమవిజయసంసిద్ధిని సూచిస్తున్నది.

ఉత్తర ఆఫ్రికా దండయాత్ర

ఈజిప్టుయుద్ధం చాలా ముఖ్యమైన దైనప్పటికి, మధ్యధరాసముద్రం యొక్క పశ్చిమకొనయందు యునైటెడ్ స్టేట్సుహోదా తలపెట్టిన మహాసంరంభంతో కలిసివచ్చేట్టుగా, ఈజిప్టు యుద్ధం ప్రారంభింపబడింది. ఫ్రెంచి ఉత్తరాఫ్రికా యుద్ధంలో అమెరికన్ సైన్యాలతోబాటుమనసైన్యమూ, విమానదళమూ, నౌకాదళాలూ కూడా యథోచితమైన, ప్రధానమైన విధులను నిర్వర్తిస్తూ వున్నవి. ఈ మహాసంరంభాని కంతకూ యునైటెడ్ స్టేట్సు అధ్యక్షుడు నేత. నేనాతని బంటును.

స్పెయిను పోర్చుగలులకు అభయం

స్పెయిన్, పోర్చుగల్ దేశాలసాక్షులు బ్రిటను, అమెరికాలచేత గౌరవించబడు నని

(3-న పేజి చూడుడు)

ఆఫ్రికా యుద్ధము

రూజ్వెల్టుగారి ప్రకటన

యూరోపులో రెండవరంగం వైసంవత్సరం

1943 లో అమెరికాకు కోటిసైన్య ముండును

వాషింగ్టను, నవంబరు 10:—

అమెరికా సంయుక్తరాష్ట్రాధ్యక్షులగు రూజ్వెల్టుగారు ఉత్తరాఫ్రికా పడమటి భాగమున అమెరికనులు సాగించుచున్న ఈ దండయాత్రనుగురించి యిట్లు చెప్పిరి:—

"ఈ దండయాత్ర ప్రారంభించుటకు జూలైనెలలోనే యోచనలు చేసితిమి. పెర్ల్ హార్బరుపైన జపానువిమానదాడి జరిగిన రెండువారముల అనంతరం చర్చిలుగారు అమెరికా సంయుక్తరాష్ట్రములకు వచ్చినపుడీసంగతి చర్చించితిమి. చర్చిలు స్టాలినులు మాస్కోలో కలసికొనినపుడును ఈ విషయము చర్చించిరి.

దండయాత్ర అమోఘముగా సాగుచున్నది.

యూరోపులో రెండవరంగం

యూరోపుపై దండెత్తుట పైసంవత్సరముగాని యిప్పుడు సాధ్యము కాదని నిర్ణయింపబడెను. ఇంగ్లీషు ఛానెలుమీదుగా యూరోపులో ప్రవేశించుటకు యెంత బలమవసరమని వివరములతో సహా ఆలోచన చేయగా అట్టి ప్రయత్నమిరాసంవత్సరము పెట్టుకొనుటకు తగిన బలము సమకూరుట కష్టమని వెల్లడియయ్యెను.

అమెరికాకు కోటిసైన్యం

1943 లో అమెరికా సంయుక్తరాష్ట్రములకు 97 లక్షలు అనగా సుమారు కోటి సైన్యముండగలదు.

1943 లో పెద్ద యెత్తున దండయాత్రలు ప్రారంభించుట సాధ్యమా, ఈ సంవత్సరములోనే చిన్న ఎత్తున దండయాత్ర మొదలు పెట్టుట యుక్తమా అనుటయే చర్చిలు గారితో నేను మాట్లాడిన ప్రధానాంశము. పెద్ద దండయాత్రకు పూనుకొనిన, సముద్రమార్గముగా చాలా ఫిరంగులు సేనలు యుద్ధస్థలమునకు కొనిరావలసియుండును.

ఉత్తరాఫ్రికా పడమటి భాగములో ఇప్పుడు జరుగుచున్న యుద్ధము జర్మనీకి రెండవరంగమనియే చెప్పవలెను.

రష్యాతో సంప్రతించకుండ మేము ఏ పనిని తలపెట్టలేదు."

రానున్న ప్రమాదముల గురించి, నేడు దేశమంతయు అప్రమత్తతతో నున్నది. అవసరమగు జాగ్రతలు తీసుకొనబడు చున్నవి. మీప్రాణమును, మీకుటుంబమును రక్షించుకొనుటకు తగుజాగ్రతలు తీసుకొనుచున్నారా?

అత్యవసర దేశరోడ్డు ఎవరెడి బ్యాటరీలు అమర్చబడిన ఒక ఎవరెడి ఫ్లాష్‌లైటుపై నాధారపడియుండవచ్చును. యెప్పుడూ ఒక ఎవరెడి బ్యాటరీల సెట్టును దగ్గరుంచుకొని సిద్ధముగానుండుడు!



Buy DEFENCE SAVINGS CERTIFICATES
EVEREADY
TRADE-MARK
FLASHLIGHTS, BATTERIES & BULBS
N.122
అవిదీర్ఘకాలమువనినిమ్మను





కావలెను

ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థినులకు ఇంగ్లీషులో మాధ్యమికస్థాయి బోధించగల, మాధ్యమికస్థాయి గ్రాధ్యుయేటు ఉపాధ్యాయురాలు వెంటనే కావలెను. సైన్సు లేదనియుండిన మంచిది. యోగ్యతాపత్రముల ప్రతులతో వ్రాసుకొనుడు. ప్రిన్సిపాలు, డోర్కాస్ట్ డియోసిసన్ బాలికల హైస్కూలు, బెజవాడ.

ఆర్షరసాయనశాల,
ముక్త్యాల.
ఆయుర్వేదౌషధములకు నిలయం

మీ ఆరోగ్యమునకు
వెన్నకాచిన
నేతి ఫలహారములు
శ్రీకృష్ణాలంచ్ హోమ్
భోజన, ఫలహారశాల
పవరుపేట, ఏలూరు.

జ్యోతిషము

సంవత్సర ఫలితం నెలవారీ	రు 2-8-0
సంవత్సర ఫలితం వారంవారీ	రు 10-0-0
5 ప్రశ్నలు	రు 1-8-0

జనన టైము తేది లేక నక్షత్రం పంపవలెను. వార ఫలితములకు అడ్వాన్సు పంపవలెను.

పురుషోత్తమాచారియర్
రవి జ్యోతిష నిలయం, నర్సాపురం, వ.గో.

రెండు రత్నములు

ఖర్జూరపండ్లు & అమృతతిలాలు

నవయవ్వనము, దీర్ఘకాలి నము, విద్యావృద్ధి స్త్రీపురుషులు సమానప్రేమ కలిగింది 60 సంతముల వయస్సుగలవారికిని నవయవ్వనము కలిగించును. ధనిక వాడి ఆనేకులు సుఖము అనందము అనుభవించుచున్నారు. నోనకపని లాటింక యిది కడపటి సుందుగా వాడి చూడుడు. 22 పండ్లుగల డబ్బా 1 న్నా, అమృతతిలా పెట్టి రు. 6/- పోస్టులర్చు అ. 7.

రాజవైద్య H. M. కమాలుద్దీన్, ఖోర్వేటినగరం, (చిత్తూరుజిల్లా)

సీలుచేసిన
గుడ్డసంచులలో
శుభ్రముగా
నుండును.



Stanes
స్టేన్సు
శ్రేష్ఠమైన ప్రత్యేక ముడి నీలగిరి
కాఫీ

మా సీలువేయబడిన గుడ్డసంచి ప్యాకింగువలన, శుభ్రమైన కాఫీ విత్తులను సప్లయిచేయకలుగుచున్నాము. మంచివి, పగిలిపోవు. మొత్తము తూకములో సరిగానుండును. మీరు స్టేన్సువారి ఆర్డరుయిచ్చినచో, మోసపోరు. మీరు మంచి కాఫీని పుచ్చుకొనదల్చిన, దాపునగల్గు స్టాకిస్టులవద్ద 8 లేక 7 పౌనుల సంచిని కొనుడు 10 పౌన్లు, 30 పౌన్లు గోనె సంచులను మద్రాసు రాజధానిలోను, బొంబాయికి దక్షిణపు వైపునగల యే రైల్వేస్టేషనుల వద్ద కైనను ప్రత్యేకముగా ఉచితముగా డెలివరీ చేయబడును

30 పౌ. బస్తాలకన్న ప్రతి [illegible] 10 పౌ. బస్తాలు ప్యాకింగు [illegible] ఉపకరించు [illegible] ప్రతి [illegible] ధరలు [illegible] వారి [illegible] కొనుడు.

ది యునైటెడ్ కాఫీసప్లయి కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.

మద్రాసులో ఏజంట్లు :
టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ్,
[illegible] మద్రాసులో ఏజంట్లు.
[illegible] :
[illegible],
12 [illegible] 13, [illegible], మద్రాసు.

గంటలపంచాంగం

చిత్రభానుసం॥ కార్తీక శు॥ చతుర్థి 1942 సం॥ నవంబరు 12 గురువారం

సూ॥ న ప 12-35 మూ ప 11-34 వర్జ్యం ప 10-4 మొ 11-34 కు నాగవతుర్థి.

శు॥ పంచమి నవంబరు 13 శుక్రవారం

సూ॥ పం ప 10-8 పూషా ప 9-52 వర్జ్యం సా 5-16 మొ 6-45 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ నవంబరు 11 తేది
బుధవారము

చర్చిలు యుద్ధాశయము

చర్చిలు ప్రధాని నిన్న "లార్డు మేయరు విందు" నందు గావించిన ప్రసంగం, విజయోత్సాహముతో నిండియున్నది. ఈజిప్టునందు జనరలు మాంట్గోమరీయును, ఉత్తరాఫ్రికా యందు ఆంగ్లో—అమెరికను సేనలును సాధించుచున్న విజయముల గాంచి నపు డీ యుత్సాహము సహజము. మూడు వత్సరములు రాత్రింబగళ్లు శ్రమించి, బ్రిటను — అమెరికాలు, అక్షరాజ్యముల నన్నివిధములను మించిన సైనిక, ఆయుధ, విమాన బలముల నిర్మించుకొనినవి. దాని ఫలితమే ఈవిజయములు. ఇకమీద నీ విమానబలాధిక్యతను, 'జాలిదలపకుండ శత్రులపై నుపయోగించెద' మని చర్చిలు ప్రధాని ప్రకటించెను. దీనితో, మిత్రరాజ్యములకు 'అంతిమవిజయ' మారంభమగునని దృఢముగ చెప్పవచ్చును.

కాని ఈ సందర్భమున చర్చిలు ప్రధాని తమ సంగ్రామాశయముల గురించి నుడివిన వాక్యములు మాత్రము ప్రపంచమం దన్ని దేశములయందును ఒకవిధమగు నిరుత్సాహమును వ్యాపింపజేయుననుట నిశ్చయము. అతడీ సందర్భమున 'బ్రిటను ధర్మరక్షణార్థము యుద్ధమున ప్రవేశించెన'ని నుడువుచు "అయినను ఒక్క విషయమును మాత్రము నేనిప్పుడు స్పష్టపరుపవలసియున్నది. మన కిప్పుడున్న దానిని ఇకమీద గూడ నిలిపి యుంచుకొనుటకు కృతనిశ్చయులమై యున్నాము. బ్రిటిషు సామ్రాజ్యపు విచ్ఛిత్తిని పూర్తి చేయుటకు గాదు, నేనినమయమున సార్వభౌముని ప్రధానామాత్యపదవిని వహించినది." అని ప్రకటించెను. ఈ సామ్రాజ్యమును గాంచి, తాను గర్వించుచుంటి ననియు, బ్రిటిషు ప్రజ లెవ్వరును గూడ సామ్రాజ్యమును గురించి న్యూనత జెందనక్కరలేదనియు గూడ అతడు హెచ్చరించెను. సామ్రాజ్యములు—అవి బ్రిటిషువారివైనను, మరెవరివైనను సరియే—ప్రజాస్వాతంత్ర్యములకును ప్రాతినిధ్యపరిపాలనాసిద్ధాంతములకును విరుద్ధములు. అక్షరాజ్యములును జపానును ఇతర దేశములు క్రమించుకొని సామ్రాజ్యముల నిర్మించుకొన దలచుచున్నందులకే, ప్రపంచమంతయు వారిని ఖండించుచున్నది. బ్రిటను, అమెరికాలు గూడ, ప్రజాస్వాతంత్ర్యములరక్షణార్థమును, ప్రజాప్రాతినిధ్యపరిపాలనాసిద్ధాంతములను ఉద్ధరించుటకే, ఈ సంగ్రామమును సాగించుచుంటిమని ఇంతవరకును ప్రకటించుచున్నవి. అందుచే ఈ విజయోత్సవసమయమున, బ్రిటిషు ప్రధాని మరల నా సిద్ధాంతముల యందు విశ్వాసమును వెల్లడించి, ఇండియావంటి బ్రిటిషు పరిపాలిత దేశములకు గూడ వెంటనే స్వాతంత్ర్య మొసగవలచితి మని ప్రకటించి యుండవలసినది. అటుల గాక, తమ సామ్రాజ్యమును యథాపూర్వముగనే నిలిపి యుంచుకొందు మని ప్రకటించుట, సామ్రాజ్యదేశములయందు త్సాహము గల్గింపదు.

ప్రస్తుతసమయమున, బ్రిటను సంగ్రామమున కింతబలమును సమీకరించుకొన గల్గుటకు కారణము, ఈ సామ్రాజ్య ముండుటయే ననియు, అందుచే నీసామ్రాజ్యమును వదలరా దనియు చర్చిలు భావించుచున్నటు లున్నది. ఆ విషయము నతడు తన ప్రసంగమున గూడ వ్యక్తపరచెను. కాని చర్చిలుగారీసందర్భమున—ప్రస్తుతము బ్రిటిషు పాలితముగ నున్న ఇండియావంటి దేశములు స్వతంత్రము లైయున్నదో, మరెంత దోడ్డడి యుండెడివో యూహించుకొనవలెను. అమెరికా సంయుక్తరాష్ట్రములీవిజయమునకు ముఖ్యకారణ మని చర్చిలు గారే అంగీకరించిరి. అమెరికా స్వతంత్ర రాజ్యముగ నుండక, వెనుకటివలె బ్రిటిషుఅధినివేశముగ మాత్రమే యున్నయెడల, ఇంతగ తోడ్పడగల్గెడిదా! నేటికిని అధినివేశముగనే యున్న కెనడా, —స్వపరిపాలితముగనే యున్నను— అమెరికాతో సరిసమానముగ తోడ్పడ గల్గుచున్నదా? దీనిని బట్టి, "సామ్రాజ్యము "కంటె, ఆకాశయబద్ధములగు, స్వపరిపాలిత రాష్ట్రములు 'ధర్మరక్షణ'కు ఎక్కువగ కృషిసల్పగలవని స్పష్టమగుట లేదా? ఇండియావంటి దేశములు స్వతంత్రములైయుండి "ధర్మరక్షణ"కు పోరాడు దేశములకు బాసటమై నిలిచియున్న యెడల యుద్ధమింతకాలము సాగియుండెడిది గాదు. అసలు ఆక్సిసు నాయకుల నిపుడావేశించియున్న పరదేశాక్రమణతృష్ణ ప్రపంచమున నింతగవిజృంభించి యుండుట గూడ అసంభవము! ప్రపంచమున, సుస్థిరమగు శాంతిని నెలకొల్పకలచుచో, చర్చిలు ప్రధాని ఈ విషయములను గుర్తించి "సామ్రాజ్య" తత్వముపై తనకు గల అభిమానమును వదలి ప్రజాస్వాతంత్ర్య సంస్థాపనకు కృషి సల్పవలసియున్నది. అట్టిమార్పును గల్గించినపుడే ఈ విజయములు సార్థకములగును. ప్రపంచమున శాంతి యేర్పడును. అటులగాక తద్విరుద్ధములగు ఆశల బలపరుచుచో ప్రపంచ మిపుడొనర్చుచున్న త్యాగములన్నియు నిష్ఫలమగును.

పార్లమెంటు సమావేశం

లండను, నవంబరు 10:—

పార్లమెంటు తిరిగి నేడు మంగళవారం సమావేశమైంది. ప్రధానమంత్రి చర్చిలు కామన్సుసభలోకి రాగానే హర్షధ్వనులు మిన్నుముట్టెను. మళ్ళీ ఆయన మొదటి ప్రశ్నకు సమాధాన మీయ లేచేటప్పటికి హర్షము చెలరేగెను. లండనులోను, వాషింగ్టనులోను పసిఫికు కాన్సిలు సమావేశాలకు వైనా ప్రతినిధి నాహ్వానించిరా, వైనా, బ్రిటను, అమెరికాలమధ్య సైనిక పరస్పర త్వమునకు యేర్పాటులు జరిగెనా అని అడుగగా ప్రధానమంత్రి అవునని సమాధానమిచ్చిరి.

త్వరలో చర్చిలు ప్రకటన

త్వరలోనే మధ్యప్రాచ్య యుద్ధపరిస్థితిని గురించి ఒక ప్రకటన చేయనున్నట్లు కామన్సులో చర్చిలుగారు ప్రకటించిరి.

హాంబర్గుపై దాడి

లండను, నవంబరు 10:—

నిన్నరాత్రి బ్రిటిషు బాంబర్లు జర్మను వాయవ్యభాగములో హాంబర్గు మీదగూడ దాడి జరిపినట్లు సైమానికశాఖ ప్రకటనలో గలదు. మన విమానాలు 15 కనబడుటం లేదు.

టువాప్సీవద్ద జర్మను అపజయం

బెరెక్కు లోయలో రష్యను విజయం

లండను, నవంబరు 10:—

బెరెక్కు లోయలో ఒక రస్తా జర్మను సేనల కెక్కువగా ఉపయోగపడుచున్నది. ఆ రస్తా చాలా ముఖ్యమైనది. దానిని రష్యనులు పట్టుకొనిరని జర్మనురేడియోలో ప్రకటింపబడెను. ముందుకు చొచ్చుకొనిపోవుచున్న జర్మనుసేనకు యీ రస్తామీదుగా యావత్తు సప్లయిలు పంపబడుచున్నవి.

టువాప్సీవద్ద జర్మను అపజయం

ప్రస్తుతం జర్మనులు టువాప్సీవద్దనే ఎక్కువగా పోరాడుచున్నారు.

టువాప్సీవద్ద జర్మనులు ఒక నదినిదాటి ముందుకువచ్చిరి. కాని రష్యనుసేనలు తిరిగి వారిని వెనుకకు తరిమివేసిరి. మరికొన్ని చోట్ల జర్మనులు వేసుచూచుటకై వచ్చిపోవుచుండిరి. ఆ ప్రయత్నములు విఫలమొనర్పబడెను. జర్మనులు చాలామంది ఒక సంకులసమరములో మరణించిరి. 400 మంది జర్మనులు మరణించిరి. 29 బారకీచులు ధ్వంసముచేయబడెను.

ఆర్లోవు ప్రాంతంలో రష్యను గూఢ సమరదళములు జర్మనుసేనలు గల ఒక రైలుబండిని ధ్వంసంచేసెను.

టువాప్సీకి యీశాన్యముగా ఉన్న ఒక ఎత్తయిన ప్రదేశమును రష్యనులు పట్టుకొనిరి. 200 మంది జర్మను లచట మరణించిరి. మిగిలిన జర్మనులు వెనుకకు పారిపోయిరి.

స్టాలినుగ్రాడు

స్టాలినుగ్రాడులోని ఒకఫ్యాక్టరీప్రాంతంలో ఒకచోట జరిగిన పోరాటంలో 100 మంది జర్మనులు మరణించిరి. రెండు శత్రుఫిరంగులు 11 మరఫిరంగులు 8 బారకీచులు ధ్వంసంచేయబడెను. స్టాలినుగ్రాడు వెనుకవైపున జర్మనుసేన లున్నచోట రష్యనులు దాడి సల్పిరి. అచట 86 జర్మనులు మరణించిరి. మరొకచోట ఒకజర్మనుదళము రూపుమాపబడెను.

8 జర్మనులారీలు ధ్వంసము చేయబడెను.

స్టాలినుగ్రాడువద్ద జర్మనుసేనలు చాలా అలసిపోయినవి. గత ఆదివారంనాడు సహకూలది చిన్నజట్లుగా జర్మనుసేనలువచ్చి పోరాడెను.

రష్యను లితరవల తిరిగి పట్టుకొనియున్న ప్రదేశములను గతవారమంతయు బందోబస్తు చేసికొనుచుండిరి. జర్మనులు కొందరు అక్కడక్కడ రష్యను సైనిక మకాములను దాటి ముందుకు పోగలిగిరి. కాని వెనుకకు తరిమివేయబడిరి. స్టాలినుగ్రాడుకు దక్షిణముగా ఉన్న కొన్నిప్రదేశాలను రష్యనులు తిరిగి పట్టుకొనిరి.

నాల్చికువద్ద

నాల్చికునకు ఆగ్నేయంగా యుద్ధముజరుగుచున్నది. ఒకజర్మనుటాంకుదళము దండెత్తి రాగా చాలా టాంకులు ధ్వంసముచేయబడెను. ఆ జర్మనుటాంకుదళము తరిమివేయబడెను.

జర్మనునావ బాల్టిక్కు సముద్రములో ముంచబడెను

బాల్టిక్కు—సముద్రములో 10 వేల టన్నుల జర్మను రవాణానావ యొకటి రష్యను యుద్ధనావలచే ముంచబడెను.

రష్యాలోని కొన్ని జర్మనుసేనలను హిట్లరు తొలగించుట

అంకారా, నవంబరు 10:—

రష్యాలోని జర్మనుసేనలను చాల్కనారాజ్యాలలోని కొన్నిజర్మనుసేనలను హిట్లరు అచటనుండి రప్పించుచున్నాడు. జర్మనీమీదకే దండయాత్ర జరుగవచ్చుననే భయముచేత ఆసేనలను రప్పించి జర్మనీ సరిహద్దులవద్ద బందోబస్తు చేయుచున్నాడు.

హిట్లరు, ముసోలినీ, లావాలుగార్లు

రోంలో సమావేశమయ్యెదరు

లండను, నవంబరు 10:—

హిట్లరు, ముసోలిని, లావాలుగారలు రోంలో సమావేశమగుదురని ఫ్రెంచి సరిహద్దు నుంచి వార్త వచ్చినది.

లావాలు ఉత్తరాఫ్రికాలో ఫ్రెంచివారు శత్రువు సెంగుకు నిరోధింప లేకపోయిరో తెలుసుకోటానికి బెర్లినులో ఉన్నట్లు యీ ఉదయము మాడ్రిడు నుంచి వార్త వచ్చినట్లుగా బోనోరిసిరిసులో రేడియోలో వినబడెను.

క్యూబా, విషీసంబంధములకు తెగదెంపులు

హవానా, నవంబరు 10:—

విషీతో క్యూబా మిత్రసంబంధాన్ని తెంచుకున్నట్లు స్టేటుమంత్రి జోసు ఆగస్టిను మెయిసెలు ప్రకటించెను.

ఈజిప్టు యుద్ధం:

సిద్దిబరానీవద్ద పోరాటం

బ్రిటిషు సేన లిబియాలో ప్రవేశించుట

కైరో, నవంబరు 10:—

ఈజిప్టు సరిహద్దులకు దాటి లిబియాలోనికి పోవునట్టి సరిహద్దు రస్తామీద సిద్దిబరానీ-సోలంరోడ్డుమీద బ్రిటిషు సేనలకు జర్మనుసేనలకు పోరాటం జరిగెను.

జర్మను ప్రకటన

బర్లిను, నవంబరు 10:—

నేడు మంగళవారం జర్మను ప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—

ఉత్తరాఫ్రికాలో జర్మనుసేనలు ఇటాలియనుసేనలు మరింత వెనుకకు పసమరగా వెడలిపోయెను. ఈసేనలను శత్రువులైన బ్రిటిషుసైనికులు వెంటాడితరుముచున్నారు.



మోల్ఫయాకనుమరస్తామీద మిత్రవిమానదాడి

ఈజిప్టునుండి లిబియాకుపోయెడి సరిహద్దు ప్రాంతరస్తామీద మోల్ఫయా కనుమ మార్గం మీదను సిద్దిబరానీ నుంచి సోలంకు పోవు రోడ్డుమీదను మిత్రవిమానదాడి తీవ్రముగా జరుపబడెను. ఆ రస్తా చాలావరకు ధ్వంసంచేయబడినది. ఆ రస్తామీద పారిపోవుచున్న శత్రుసైన్యములతాలూకు మోటారు శకటశ్రేణిమీద బాంబులు వేయబడెను. అవి ధ్వంసమైనవి. బ్రిటిషుసేనలు ఎడారిప్రాంతంమీదనే, నేల ఎండియుండుటవల్ల ముందునకు అతివేగంగా పోగల్గుచున్నవి.

శత్రుసైనికులు చాలామంది ఖైదీలుగా పట్టువడుచున్నారు. ఇటాలియనుసైనికులు అనేకులు జర్మనుసైనికులను విడనాడుకొని ఖైదీలుగా లొంగిపోవుచున్నారు.

సార్జీనియామీద మిత్రవిమానాలు దాడి వెడలెను. అచటివిమానాశ్రయంమీద బాంబులు వేసెను. ఒక శత్రువిమానం పడగొట్టబడెను. 2 మిత్రవిమానాలు తిరిగిరాలేదు.

హిట్లరు ముందెత్తు యేమిటి?

ఫ్రాన్సు ఆక్రమణమునకు పూనుకొనునా?

లండను, నవంబరు 10:—

ఇవ్వాళ ఉదయం పత్రికలలో సైనిక, రాజకీయ విలేఖరు లంతా గూడా హిట్లరు తరువాత యెత్తుయేమిటని అడుగుచున్నారు.

ఉత్తరాఫ్రికాను మిత్రమండలిఆక్రమించినందుకు పోటీగా జర్మనీ విషీఫ్రాంసును ఆక్రమించునని బెర్లినులో వదంతు లున్నట్లు డెయిలీహెరాల్డు విలేఖరి తెలుపుచున్నాడు. ఫ్రెంచి మధ్యధరాతీరం తగిన రక్షణ లేకుండా ఉంది. ఆతీరాన్ని సాధ్యమైనంత త్వరలో ఆక్రమించి బలపరచాలని జర్మను వారకు కోరుం సహజం. ఇటలీలో గ్రీసులో జర్మనుసేనలనుచేర్చి ఇటాలియనులను గట్టిగా నిలిచేటట్లుచేయాలని వారు ఆలోచించవచ్చు గాని మనుష్య లెక్కడనుంచి వచ్చెదరనేదే సమస్య.

డెయిలీ మెయిలు సైమానికవిలేఖరి జర్మను సైమానికులు శీతకాలములో బ్రిటను మీద దెబ్బతీయాలని ఆలోచించినట్లు, యిప్పుడు వారు దక్షిణముగా త్వరలో పోవలసి వచ్చినట్లు తెలుపుచున్నాడు.

న్యూసు క్రానికలులో ఏ. జే. కమ్మింసు వ్యాఖ్యాతవ్రాస్తూ ఇటలీనౌకాదళము యుద్ధములోకి వచ్చునా అని అడుగుచున్నాడు. ఈజిప్టులో ఆరు ఇటాలియను డివిజనులను రోమెలు వదిలేసి వచ్చినందువల్ల ఆగ్రహము కలిగిన ముసులోనిని ఇటాలియనులు యిప్పుడు తమ నౌకాదళాన్ని త్యాగంచేయాలనిహిట్లరు ఒప్పించ లేకపోవచ్చు నను ఆయన సమాధానం చెపుచున్నాడు.

'తృప్తికర' ప్రత్యుత్తరాలు

వాషింగ్టను, నవంబరు 10:—

పోర్చుగలు ప్రెసిడెంటు దగ్గరనుంచి, స్పెయిను నేతలు ఫ్రాంకో దగ్గరనుంచి యాధ్వెట్టు అధ్యక్షునకు వచ్చిన ప్రత్యుత్తరాలు తృప్తికరంగా ఉన్నవని అధ్యక్షుడు తెల్పినట్లు నేను కార్యదర్శి టీమంగారు చెప్పిరి.

స్థానిక వార్తలు

మదరాసులో ఎ. ఆర్. పి. పెస్టు

మదరాసు, నవంబరు 11:—

మదరాసులో నిన్నరాత్రి 4 గంటలకు ఎ. ఆర్. పి. పెస్టు హెచ్చరిక కూత వినబడెను. ముందు ప్రకటించినట్లు అర్ధగంట కాక 1 గంట సేపువరకు విడుదలకేక వినబడలేదు.

మదరాసు రేడియో

నవంబరు 1 వ తేదినుండి మదరాసు రేడియో 2 వ కార్యక్రమం సాయంకాలం 4 నుండి 8 గం.ల వరకు 48-78 మీటరులపై ప్రసారం చేయబడుచున్నది. రాత్రి 8 నుండి 10 గంటల వరకు అదేమీటరులో దక్షిణ ఇండియా అదనపు కార్యక్రమము జరుగుచున్నది.- అని రేడియో అధికారులు ప్రకటించుచున్నారు.

రాకపోకలు

మదరాసు, నవంబరు 11:—

సహకారసంఘాలరిజిస్ట్రారు శ్రీ. డబ్ల్యూ. ఆర్. యస్. సత్యనాథన్ గారు నిన్నరాత్రి కోయంబత్తూరు వెళ్లిరి.

పోస్టుమాస్టరు-జనరలు డబ్ల్యూ. పి. మాన్లె గారు నిన్నరాత్రి బెంగ్లూరు వెళ్లిరి.

పబ్లిక్కు హెల్తు డైరెక్టరు డా॥ ఆర్. ఆదిశేషన్ గారు బెంగ్లూరుకు నిన్నరాత్రి వెళ్లిరి.

కర్నూలుబోర్డు స్పెషలుఆఫీసరు

శ్రీ రావుసాహెబు బి. పి. శేషారెడ్డి గారు (జీతంలర్లు) కర్నూలు జిల్లాబోర్డు స్పెషలు ఆఫీసరుగ నెలకు రూ 500/- జీతంపై నిర్మింపబడిరి.

శ్రీ నంబూరి బసవయ్యశ్రేష్ఠిగారు

బెజవాడవర్తకప్రముఖులలో ముఖ్యులు. వీరిని మద్రాసు ప్రభుత్వమువారు బెజవాడ ఆనరరీ బెంచి మేజస్ట్రేటుగా నియమించిరి.

మంచి గడియారాలు తక్కువ ధరలు



మేము యుద్ధానికిముందు కొనటంబట్టి చౌకగా అమ్ముతున్నాం. పరిదైనటైము చూపుతుంది. 5 సం॥ గ్యారంటీ. క్రోమియంకేసు రిస్టువాచి రు 12/8/- గోల్డెన్ రు 14/- లేడీస్వైజు రు 14/- రోల్డుగోల్డు రు 16/8/- రెక్టాంగులర్ రు 20/-4 జాయల్సుగల రోల్డుగోల్డు 10 సం॥లు గ్యారంటీ రు 25/- శ్రేష్ఠమైంది రు 27/- పోస్టేజి అ. 10 లు అదనము.

H. DAVID & CO, P.B. 11428, CALCUTTA.

రూ. 1000 బహుమానము

బుతుస్రావం
మెన్సోలైఫ్ పిల్సు ఏ కారణంవల్ల మరతకాలు మయినా ఆగిపోయినబుతుస్రావమున్నవారికి రోజులో సరిచేసి, నెల నెలకు సుఖంగా అయ్యేటట్లు సుదర్భగలదు. నూటికి 100 పాళ్లు విజయమునకు గ్యారంటీ. వెల రు. 5-8-0. వి. పి. ఛార్జీ అదనం.

జననిగ్రహం
చంపా: బిడ్డలు పుట్టకుండా వుండడానికి సత్యకమైన, సురక్షితమైన మార్గం. రెండేళ్లదాకా పూర్తి రక్షణమందు. వెల రు. 2-4. శాశ్వతంగా బిడ్డలు పుట్టకుండుటకు పూర్తిరక్షణమందు వెల రు. 5-4. బాగా గుణమయ్యేదేమి కలిపితే పొట్టు తిరిగి పంపివేయుటకు గ్యారంటీ. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో జరపాలి.

ఈ మందులలో యేదైనా పనిచెయ్యలేదని బుజువుచేసినవారికి రు. 1000 లు బహుమతి.

KAVIRAJ L. SINGHA B. R. V. B. (A. P. R.) Tarn Taran (Punjab).

దీపావళికి తగ్గింపు రేట్లు 6-11-42 తేదీ
ఆంధ్రపత్రికలో చూడండి.
శ్రీ వన్ అండ్ కో., తణుకు.

రత్నత్రయవటి
బలము, యౌవనము, తేజస్సు నిచ్చును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

వసంతకుసుమాకరం.
మధుమేహము (DIABETES), అతిమూత్రము, నాచకురుపులు, శుక్లనష్టము మొదలగు వ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము.
తులం రూ. 20.
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి.
శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.
కేటలాగు ఉచితము.

కావలెను
చీఫ్ ఏజంట్లు, స్పెషల్ ఏజంట్లు,
ప్రతినిధులు కావలెను.

యునైటెడ్ యిండియా
ప్రావిడెంటు అస్యూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగు,
ఎస్ప్లనేడ్, - - - - మద్రాసు.
వివరములకు శ్రద్ధబట్టీగారికి వ్రాయగోరుడు :
మీకు, నాకు ఇన్సూరెన్సుకు సరియైన కంపెనీ.

స్త్రీలకు సుఖజీవనాన్ని చేకూర్చును



అబలా-బంధబ్ జోగ

గర్భాశయము సక్రమంగా నుండునిచో స్త్రీల ఆరోగ్యం, ఆనందం, సౌందర్యం, గర్భధారణ తుయు మొందును.

అబలా-బంధబ్ జోగ ల్యుకోరియా, కుట్టునొప్పి, అతిస్రావము, దడ, తల నొప్పి, వంధ్యత్వము మొదలగు గర్భాశయ, బహిష్టు బబ్బులకు ప్రశస్తమైన ఆయుర్వేదౌషధము. అ దాన్ని, ధాతుపుష్టిని త్వరలో చేకూరుస్తుంది

అబలా-బంధబ్ జోగ స్త్రీల వ్యాధులకు ప్రశస్తమైంది

అధ్యక్షుడు-డాక్టర్ తోసిన్ చంద్రఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదాచార్య, ఎఫ్. పి. ఎస్. (లండన్) ఎం. పి. ఎస్. (అమెరికా), లోగడ భగల్పూర్ కాలేజీలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

కోరువారికి ఔషధ నిర్ణయము, క్యాటలాగు ఉచితము.

సాధనౌషధాలయ-ఢాకా.

ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధముల తయారుచేయువారు.
బ్రాంచీలు, ఏజన్సీలు:-ఇండియాలో అంతటను, విదేశములలోను కలవు.
17-ఏ, బ్రాడ్వే, మద్రాసు : 115 శాంతపేట, మైసూరు.

ఈ విగ్రహమునకై నిరీక్షించుడు!



తాతా అండ్ స్కాబ్

TATA AND SCOB

తాతా బార్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, & ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

"ఆయుర్వేద శిక్ష"

A Text Book of Ayurveda

సంపాదకులు :
డా॥ ఆచంట లక్ష్మీపతిగారు
గవర్నరుపేట, బెజవాడ.

2000 పుటలకుమించు ఈగ్రంథము అచ్చులో నున్నది

ఇది-ఆయుర్వేదమును చదువగోరువారు పఠింపవలసిన గ్రంథము.
గ్రామవైద్యులకు, గృహస్థులకు మిక్కిలి ఉపయుక్తమైనది.
పాశ్చాత్యవైద్యులు ఆయుర్వేద విజ్ఞాన సంపాదన నిమిత్తము చదువవచ్చినది.
గ్రామమున కొక్కటి తప్పక ఉండదగినది.

1. సూత్రస్థానము (Fundamental principles) రు 4
2. ఆరోగ్యస్థానము (Hygiene) రు 4
3. ఔషధస్థానము (Meteria Medica) రు 4
4. చికిత్సాస్థానము (Diognosis and treatment) రు 4
5. ఉత్తరస్థానము (Surgery and Midwifery) రు 4

ఐదు సంపుటములు :: వెల రు. **20-0-0**

కాగితము దొరకనందున కొద్దిప్రతులే ముద్రింపబడును. వెంటనే సొమ్ము పంపి మీ పేరు రిజిష్టరుచేసుకొనుడు.
1943 జనవరి 1 లోగా సొమ్ము పంపువారికి రు 15 లకే వచ్చును.

చిత్తూరులో అరెస్టులు

గూడూరులో శిక్షలు

కోవెలకుంట్ల తాలూకాలో ఇంట్లో సోదాలు

(మా విలేఖరుల వద్దనుండి)

నవంబరు10:—చిత్తూరుకాంగ్రెస్ చిత్తూరు ప్రచారకులలో నొకరగు మాజీ మునిసిపల్ కౌన్సిలరు జనాబ్ బాబా సాహెబుగారిని నిన్నటిదినము పోలీసువారు దేశరక్షణ చట్టముక్రింద అరెస్టుచేసి రిమాండులో నుంచియున్నారు.

వీరితోకూడా శ్రీ సూరిబాబు అను యువకునిన్ని అరెస్టుచేసి వదలివేసిరి.

కాళహస్తి రైలు కేసు

పైకేసులో ప్రాసిక్యూషన్ తరఫున వచ్చిన సాక్షులలో కొందరు ప్రాసిక్యూషనకు విరుద్ధముగా సెషన్సుకోర్టులో సాక్ష్యమిచ్చినారని సెషన్సు జడ్జి న్యూసామ్, బి. సి. ఎస్. గారు వార్లను ప్రాసిక్యూషన్ చేయుట కుత్తర్వు నిచ్చినట్లు తెలియుచున్నది.

గూడూరులో శిక్షలు

నవంబరు 10:—ఈదినము మధ్యాహ్నం గూడూరు జాయింటు మేజస్ట్రేటు ఐ. ఆర్. జోన్సుగారి యెదుట కరపత్రములు పంచినారనియు చట్టవిరుద్ధములైన కేకలువైచినారనియు టి. యస్. గణపతిఅయ్యరు, పి. పోలయ్యగార్లపై తేబడిన కేసు విచారణ జరిగెను. శ్రీ గణపతి అయ్యరుగారు ప్రతివాదన లేదనియు, ఏవిధమైన క్రాసుజేయదలచుకొనలేదనియు, ఏప్లీటుమెంటు నివ్వ నవసరము లేదనియు తాను నిర్దోషులమని మాత్రము తెలిపిరి. మీదట కలెక్టరు దొరగారు ఇండియా డిఫెన్సురూల్సు 38 (1) (ఇ) క్రింద, చెరి 6 నెలలు కఠినశిక్షయు, 38 (5) వగైరాలక్రింద 6 నెలలు కఠినశిక్షయు, కాని రెండు శిక్షలు ఒకేకాలమున నమలవించవలసినట్లును తీర్పుచెప్పిరి.

ఇండియా డిఫెన్సురూల్సు క్రింద నోటీసులు

నాయుడుపేటలో యల్. పకీరయ్య, మిర్యాల గోవిందయ్య, మైలారు కొండయ్య కెట్టిపల్లి వెంకటకృష్ణయ్య వగైరాలనున్న, కామేశ్వరు కాళప్ప, శ్రీనివాసులు, వెంకయ్యగార్లకున్ను గవర్నమెంటు నుండి ఇండియా డిఫెన్సురూల్సు 26 (1) క్రింద నోటీసులు జారీచేయబడెను. వారు రాత్రి వేళ పోలీసువారికి తెలియకుండా ఎచ్చటికో పోరాదు. పోలీసువారు వచ్చినప్పుడు ఇంట్లో ఉండితీరాలె. లేనిచో నేరస్థులుగా గణింపబడుదురు.

అనంతపురము

నవంబరు 10:-గుత్తి రివిన్యూ డివిజనల్ ఆఫీసులో ఆక్షేపణీయ మగు కరపత్రములను పంచినదను కారణమున అనంతపురం తాలూకా ఇల్లూరుగ్రామం శ్రీమతి కేశమ్మను పోలీసువారు గడచినవారం దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేసి గుత్తి సబ్ జైలులో నుంచియున్నారని తెలిసినది.

గడచిన సెప్టెంబరునెలలో కళాశాల రసాయనశాస్త్రపరిశోధనా గారమున కలిగిన అగ్నిప్రమాద సందర్భములో అరెస్టుచేయబడి యుండిన విద్యార్థులు, మొదలగు పదుముగ్గురుపై సబ్ మేజస్ట్రేటు కోర్టులో కేసు ఈనెల 9 వ తేదీకి వాయిదాయుండెను. కాని పైకేసు స్పెషల్ జడ్జి కోర్టుకు మార్పులోనున్నదను కారణమున విచారణ జరుగలేదు.

భీమవరం అల్లరులు విచారణకు వాయిదా

నవం 10:— ఆగస్టు 17 వ తేదీని భీమవరంలో జరిగినఅల్లరులను పురస్కరించుకొని పోలీసువారిచే దాఖలుచేయబడిన 4 కేసులలో హైస్కూలుదగ్గర జరిగిన అల్లరులకేసును ఈ నెల 19 వ తేదీకిని, శివరావుపేటదగ్గర జరిగిన అల్లరుల కేసును 17 వ తేదికిని భీమవరం స్పెషల్ మేజస్ట్రేటు శ్రీ ఐ. వి. శేషగిరిరావునాయుడుగారు నిన్న నేడు వాయిదా వేసినారు.

ఇదివరలో అనుమానంమీద అరెస్టుచేసి భీమవరం అల్లరుల సందర్భములో ఇంతకాలమూ రిమాండులో ఉంచబడిన శ్రీ ముదిగంటి శేషగిరిరావు, 2. నాగన్న అను ఇరువురుమీదను కేసులేదని పోలీసువారు చెప్పినందున నిన్నటిదినం విడుదల చేసినారు.

కోవెలకుంట్ల

నవంబరు 8:—కోవెలకుంట్ల తాలూకా ముక్కమల్లగ్రామంలో యుండే తోగ్లపురి వెంకటనారాయణ, పంచాయితీబోర్డు ప్రసిడెంటుగారి గృహము కొద్దిరోజుల క్రిందట దొంగతనమైనప్పుడు బందీసాహెబ్ గారు కొంతమంది పోలీసువారితో కలిసి సోదా గావించిరి. పంచాయితీబోర్డు ఆఫీసుకూడా సోదాచేసి కాంగ్రెసు సంఘసభ్యత్వ పుస్తకముల రశీదులున్ను, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ శాంతిదళపత్రములు పట్టుకొనిరి.

సింహళానికి బియ్యం ఎగుమతి

ఆచార్యరంగా ప్రకటనకు ప్రభుత్వంవారి సమాధానం

మదరాసు, నవంబరు 10:—ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

"కొన్ని జిల్లాలలో అసలే సరకుతక్కువగనుంటే జిల్లా కలక్టరులు సింహళమునకు బియ్యం ఎగుమతిచేయుటకై జాగ్రత్త చేయుచున్నారు." అని ప్రొఫెసరు ఎన్. జి. రంగా ఎం. ఎల్. ఎ. (సెంట్రలు) గారు పత్రికలలో ప్రకటించిరి. "రాయలసీమలో కరువు పరిస్థితులు" అను శీర్షిక నా విషయము పత్రికలలో ప్రకటింపబడెను. రంగాగారి ప్రకటనకు ఎట్టి ఆధారములేదని ప్రభుత్వంవారు తెలపనోరుచున్నారు. సింహళమునకు సరకు పంపుటకై బియ్యం జాగ్రత్త చేయవలసినదిగా ఉత్తరువులు చేయలేదు. రాయలసీమ జిల్లాలను కడప, కర్నూలు, బళ్లారి, అనంతపూరు చిత్తూరులనుండి సింహళమునకు బియ్యం ఎగుమతి అనుమతింపలేదు

మదరాసు మేయరు ఎన్నిక

ఈనెల 19 వ తేదీని జరుగును

మదరాసు, నవంబరు 10:—మదరాసు మునిసిపాలిటీ క్రొత్తమేయరు ఎన్నిక యీనెల 19 వ తేదీన జరుగును. ఈ వత్సరం బ్రాహ్మణేతర హిందూసభ్యుని మేయరుగ ఎన్నుకోవలసియున్నది. కావున ఆసభ్యులలో ఆసంఘం వారందరిసమావేశం 16 వ తేదీన ఏర్పాటుచేయబడెను. సభలో యునైటెడు నేషనలిస్టుపార్టీ అధికసంఖ్య కలిగియున్నది. అభ్యర్థిని నిర్ణయించుటకు యీపార్టీ సభ 14 వ తేదీన జరుగును. కాంగ్రెసుపార్టీవారు పోటీచేయరు. కాని 15 వ తేదీన సభచేసి ఎవరికి సహాయం చేయడమో నిర్ణయింపరు.

బి॥ బి॥ గోపతి నారాయణస్వామి శెట్టిగారును, డా॥ వెంకటస్వామిశెట్టిగార్ల పేర్లు యీసందర్భమున పేర్కొనబడుచున్నవి.

అల్వకొండగ్రామంలో శ్రీరామ సుబ్బారెడ్డిగారి గృహమునకూడా సోదాచేయబడెను. కాని ఆక్షేపణకరమైన దేమియును దొరకలేదు.

శివవరంగ్రామం మారం సుబ్బారెడ్డి పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగారి గృహమును పోలీసువారు సోదా గావించిరి. ఏమియు ఆక్షేపణకరములైన పత్రములు దొరకలేదు.

జామీను నిరాకరింపబడుట

పెనుగొండ, నవంబరు 6:—ఈ డివిజను మడకశిరాతాలూకా, గుడదహళ్ళి గ్రామమున గాంధీజయంతి యుత్సవ సందర్భమున ఈ గ్రామస్థులు 6 గురు డిఫెన్సురూల్సుక్రింద అరెస్టు చేయబడి గడచిన నెల 16 వ తేదీనుండి యీ యూరి సబ్ జైలునందు రిమాండులో ఉన్నారు. వీరి తరఫున శ్రీ బి. సుబ్బారావు నిన్నటిదినం జామీను పిటిషను దాఖలుచేయగా, డి॥ కలెక్టరు శ్రీ డి. ఆర్. సుందరం బి. ఎ. గారు జామీను పిటిషను నిరాకరించిరి.

పై 6 గురిపై ఛార్జీలు పెట్టబడినవి. ఈ నెల 21 వ తేదీనాటికి విచారణకు వాయిదా వేయబడినది. ఈ కేసులో 7 వ ముద్దాయి యింకను పోలీసువారికి చిక్కలేదు.

ఈతాలూకా మాజీకాంగ్రెసుసంఘ కార్యదర్శి శ్రీ జి. వి. సత్యనారాయణశెట్టిగారి యిల్లుకూడ బుక్కపట్టణమున సోదాచేయబడెను. వీరియింటియందు కొన్ని కరపత్రములు గయికొనబడినవనియు, ఈ కాగితములు నిషిద్ధకరములు కావా అనువిషయం తెలుసుకొనుటకై పై అధికారులకు పంపబడినవని తెలియుచున్నది.

కర్నూలు

నవంబరు 7:—గరికపాటి వత్సరము సత్యాగ్రహముచేసి జైలుకు వెళ్లిన శ్రీయుత యం. సుబ్బారావు అను నరసు ఆక్షేపణీయమైన కరపత్రములు పంచిపెట్టినాడని దేశరక్షణ నిబంధనలు 38 (5) క్రింద కర్నూలు సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారు ఆరునెలలు కఠినశిక్ష విధించి 'పిడ్లాసు' పొందించిరి. యీకమీదట యీలాటి పనులలో పూనకోనని క్షాతమూలకముగా వ్రాసియిచ్చియుండెను.

భీమవరం

నవంబరు 7:—శ్రీ దిగవల్లి శివరామ శర్మగారు (ఉంకి) ఆగస్టు 13 వ తేదీని నిషేధకరమైన ఉపన్యాసము గావించినారని కేసుమీద భీమవరం సబ్ డివిజనల్ మేజస్ట్రేటు శ్రీ ఐ. వి. శేషగిరిరావుగారు నిన్నటిదినమున విచారణ గావించి, శ్రీ శివరామ శర్మగారికి రెండు ఏండ్లు కఠినశిక్షను విధిస్తు తీర్పు చెప్పిరి.

చర్చిలు ఉపన్యాసం

(1-వ పేజి తరువాయి)

అధ్యక్షుడు యూజ్వెల్టుగారు ప్రకటనచేశారు; బ్రిటిషు ప్రభుత్వంవారుకూడా దానికి బలపరిచారు. ఈదేశాలు స్వతంత్రంగానూ, సంపత్సమృద్ధితోనూ, శాంతితోనూ కర్జిల్లవలెననే మా ఆశయం. ఈ దేశాలయెడల మా విధానంకూడా ఇట్టి దే. ఐరీయర్ ద్వీపకల్పంయొక్క ఆర్థికసంపదను అభివృద్ధిచేయటానికి బ్రిటను, అమెరికాలు తమశక్తిమేరకు సహాయపడుతూ వచ్చినవి. శాంతి నెలకొనడానికి ఆ దేశస్థులకు శాంతీ, విశ్రాంతి అవసరం.

ఫ్రాన్సు ప్రజలపట్ల సానుభూతి

జర్మను పదాఘాతంకింద అణిగిపడివున్న ఫ్రాన్సును గురించి మేము చింతిస్తున్నాం. ఫ్రాన్సు తిరిగి తలయెత్తుతుందని నేను గాఢంగా విశ్వసిస్తున్నాను. డిగాల్, గిరాల్ లాంటి వ్యక్తులున్నంతవరకూ ఫ్రాన్సుయొక్క భవిష్యత్తులో నాకు అకుంఠితమైనవిశ్వాసం కద్దు. ఫ్రాన్సు తిరిగి స్వతంత్రమై బలయుతమై తన సామ్రాజ్యాన్ని ఆల్సేస్-లోరైన్ ప్రాంతాన్ని తిరిగి గణించుకొనవలెననే మేము కాంక్షించేది.

రాజ్యసంరక్షణ సంకల్పం

"లాభాలకోసం, రాజ్యవిస్తీర్ణం కోసం మేమీ యుద్ధంలో ప్రవేశించలేదు. గౌరవాన్ని నిలబెట్టుకోటానికీ, ధర్మాన్ని స్థాపించటానికి మాత్ర మే యుద్ధంలో కలగజేసుకున్నాం. ఐనా, ఒక్కవిషయం మాత్రం స్పష్టం చేయాలి. మాకున్నదానిని మేము సంరక్షించితీరుతాం. బ్రిటిషు సామ్రాజ్యంయొక్క అపరకర్మాలను నిర్వర్తించటానికిగాను నేను ప్రధానామాత్యపదవిని చేబట్టలేదు. బ్రిటిషు సింహాసనం చుట్టూ పరివేష్టించివుండే బ్రిటిషుకామన్ వెల్తులో సభ్యుడనైవున్నందుకు నేను గర్విస్తున్నాను. ఈ సమాఖ్య లేనిది ధర్మసంరక్షణ సాధ్యమయ్యేది కాదు. క్రుంగిపోతూ వుండే ప్రపంచాన్ని నిలబెట్టటానికి; వుద్ధరించటానికి పర్వతంవలెనున్న మిక్కిడ నిలిచివున్నాము. మా చరిత్ర మాకు సాక్ష్యం. మా ప్రవర్తనకు మేము క్షమాపణలు చెప్పకోనక్కరలేదు. ఆఫ్రికన్ ఖండంలో రెండూ ఒకేవ్యూహంయొక్క భాగాలు. ఈ రెంటినీ జయప్రదంగా నిర్వహించటానికి చాలాకాలంగా మేము పాటుపడ్డాము. వీటినిగురించి ధైర్యంగా వైప్పకోటానికి అవకాశం ఇప్పుడేర్పడింది. ఆంగ్లభాష మాట్లాడే జాతుల మైత్రినీ, బాంధవ్యాన్నీ ఇది మరింత దృఢపరుస్తుంది. సర్వప్రపంచానికీ నూతనమైనఆశను చిగిరిస్తుంది."

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, నవంబరు 11:—

జపాను పట్టుదారపు కనబడునూలు (5 పౌనుల కట్టు)	రు. అ. పై.
54/2 నిప్పాన్ చలదరం	27-6-0
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్టు)	150 (5) స్టాకులేదు
(150 నెం. 1) జోతి	,,
2/150 ప్లార్ ఎలిఫెంటు (10 పౌనులు)	
జపాను రెయాన్ నూలు	స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్టు) బూడిదరంగు	15-12-0
40 నెం. (5 పౌనుకట్టు) బూడిదరంగు	11-2-0
80 నెం (5 పౌనులు) బూడిదరంగు	22-2-0
80 నెం (5 పౌనులు)	26-8-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	15-0-0
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	15-4-0
40 నెం రంగనిలాస్ (10 పౌ)	21-11-0
40 నెం కామధేను (10 పౌను)	21-12-0
40 నెం కొచిన్ (10 పౌను)	21-11-0
60 నెం పయనీరు (5 పౌ)	22-2-0
60 నెం కొత్తారి	22-1-0
60 నెం ఇతర రకాలు (5 పౌ)	20-12-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	27-8-0
80 నెం.	26-12-0
100 నెం. పయనీరు ,,	41-0-0
,, ఇతర రకాలు ,,	38-0-0
28 నెం (10 పౌ)	19-8-0
30 నెం ,,	19-12-0
32 నెం ,,	20-0-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, నవంబరు 11:— 12-30 ఇం.

సవరను 1-కి (బోకుధర)	47-12-0
సవరను 1-కి (చిల్లరధర)	48-0-0
పెట్లా బంగారు (తులం)	65-12-0
గోల్డుమూసా తులము 1-కి	65-8-0
సీసు వెండి తులము 100-కి (రెడి)	110-0-0
బారు వెండి ,, (వాయి)	
వెండి తులం 1-కి	1-2-0

బహిష్టు తెరిగి ప్రారంభమగుచుంది. సెక్సోలా (రిజిస్టర్డు) ఒక్కబాటిలో బహిష్టును దక్కపర్చును, ఎంతకాలం కైనా నిచ్చిన ఫర్వాలేదు. గర్భనిరోధానికి నిశ్చయమైన మందు. కూ. 2-8-0. జాబులు ఇంగ్లీషులో వ్రాసుకొండి.
Dr. B. K. BHADURY, Sirajganj. (Bengal) B. A. R.

1. శ్రీపాదుకరక్షజపటి, జనరల్ టానిక్. రు 3.
2. శ్రీపాదవనంతమనుమూలకరం హూత్రలు. రు 5.
3. శ్రీపాదవాదంచిని ఇత్తకం. పిరుల వృద్ధి. రు. 2½.
4. శ్రీపాదఆనందరంధ్రం మూలిక్యాగుటికి రు 2½

జోసోకిమకల్కుకాకినాడ.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు : తణుకు పి॥ గోదావరి.

స్థాపితం: 1920

శ్రీ కృష్ణా క్షేమము కుష్ఠు, మేహ సుఖ, బొల్లి మొదలగు దీర్ఘవ్యాధులకు గ్యారంటీచికిత్స. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.



బైనిన్ అమారా సేవించుటకు ముందు

తరువాత

నాతుపుష్టి తగ్గినవారికి, రక్తము క్షీణించినవారికి, నిస్సత్తువగ నన్నవారికి బలము, ఆరోగ్యము, సుఖము కలుగుటకు బైనిన్ అమారా అత్యావసరము. మరియు జ్వరానంతరము బైనిన్ అమారా బలవర్ధకౌషధముగ పనిచేసి, సంపూర్ణ ఆరోగ్యమును చేకూర్చును.

తయారు చేయువారు :
అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటుకాబడినది.)
క్లైవ్ బిల్డింగ్సు, కలకత్తా.

నిరసమునకు, బైనిన్ అమారా

వెంటనే బయలుదేరుటకు

మేలైన దీపపుకాంతికి



కారును స్టార్టుచేయుటకు మరియు లైటుకు.

Local Agents:

THE GENERAL ELECTRIC CO., (INDIA) LTD.

MAGNET HOUSE,

Mount Road, Madras & at Bangalore, Coimbatore & Hyderabad.

Ex 647A

సుగంధమే

స్త్రీల సమ్మోహనాస్త్రము. ఈ మనోహరమైన కెంటును వాడి చూడుడు.

ఒట్టో డిల్ బహార్

(రిజిస్టర్డు)

మీ చేతిరుమాలుపై కొద్దిగా జేనుకు జేయెంతో నేపటివరకు నిర్మలంగా వుంటుంది. ఇది పువ్వులలోనుంచి తీసి సీసాలలో పట్టబడెను. దాని సుగంధం పెట్టేగావుండదు. మధురంగాను, సున్నితంగాను వుంటుంది. యిప్పుడు ఒక్క సీసా కొనిచూస్తే, మళ్లీ దాన్ని వదిలేరు.

దానిలో మద్యసారమేమీ లేదు. కేవలం పువ్వులనుంచే తయారుచేయబడింది. మీ సౌకర్యానికి గాను సారంతీసి చిన్న సీసాలలో పట్టబడినది. వెల ½ ఔన్సు రూ. 1-4 0. 1 డ్రాం అ. -/14/- సెంటెడ్ కార్డులు డజను అ. 10/-

సోల్ ఏజెంట్లు.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి. 2.

WANTED AGENTS! ఏజంటులు కావలయును

క్యాలండర్లు

1943

ధర వివరములకు వ్రాయుడు.

వాగ్నుగి • ముద్రణ • బండిన రోజు కలుపు పత్రికలు పత్రికలు పుస్తకములు మరియు పూలకు గమ్యాలలో వున్నవి

ఉత్తరప్రత్యుత్తరాలకు చిరునామా: మానేజరు

HEWLETT'S

అజీర్ణము

MIXTURE

హ్యూలెట్స్ మిక్స్చర్

పేగులు, కడుపు జబ్బులకు 60 సం॥ వాడుకలోనున్న అమోఘమైనది

అన్ని మందుల షాపులలోను

కెమిస్టులవద్దను 4 ఔ॥ 10 ఔ॥ న్నల సీసాలుగా అమ్మబడును.

రోజాపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భ వాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని కలించి కాలవిరేచనమును శక్తిగా కలిగించును. 15 తులాడబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0

పి. శి. ఏ. అండు కంపెని, No. 2. ఆయుర్వేదసమాజం, చెరిదేపి, నెల్లూరుజిల్లా.

రోజుకు రూ. 30/-లు గడించండి. మా ఫాన్సీ న్యూ గోల్డు, దాని ఆభరణముల ఏజన్సీ తీసుకుని మీరు రోజుకు రూ. 20/-లు సంపాదించుకోగలరు. ఒకజత చెవిపోగులు, ఒకజత గాజులు, రెండు ఉంగరాలు, ఒక పతకము లేక 4 తులాలు బంగారం కాంబినేషనుగా పంపబడును. క్యాటలాగు ఉచితం. కనీసం మన్ ధరకు యివ్వబడు కాంబినేషన్లు పంపుకోండి. A(2 65)

FANCY NEW GOLDWORKS, Halqa No. 34, Lahore.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

ధన్వంతరిఔషధాలయం

బెజవాడ.

పిల్లల జ్వరబిళ్ళల, ప్లీహ వ్యాధులను నివారించి ఛీమబలమిచ్చునది.

గోపాల్సు పొదిన.

సర్వామేహములను నిర్మూలింపకేయునది.

గోపాల్సు అంబరు పిల్సు.

కస్టమర్లు—పంట్లువంక దారకన్నయ్య, బెజవాడ.

దగ్గు ఉబ్బసము ఆయాసము మరియు సకళమైన శ్వాసకోశవ్యాధుల మీదను

అమోఘముగా పనిచేయును

కాశ్మీర్ అన్నిచోట్లదొరకును

క్షీరసముద్రంఫార్మసీ. రాజమండ్రి

బిడ్డల లివర్ & స్లీన్ వ్యాధులకు

సుప్రసిద్ధ వైద్యులు జమ్ము వెంకటరమణయ్యగారి లివర్ క్యూర్ నే సిఫార్సు చేయుచున్నారు.

జమ్ము వెంకటరమణయ్యగారి

లివర్ క్యూర్

నకలు మందులను చూచి మోసపోకుడు

అందరి కెమిస్టుల వద్ద దొరుకును; లేనిచో క్రింది విలాసమునకు వ్రాయుడు.

జమ్ము వెంకటరమణయ్య & సన్సు.
1/1, ప్రకాశ రోడ్డు, మైలాపూర్, మద్రాసు
శాఖలు: బాంబాయి, కలకత్తా, లాహోరు, బెజవాడ, తిరువాన్కూరు మరియు ఇతర ప్రధాన పట్టణములందు కూడ అమ్మబడు చున్నవి.

డార్లను ఖైదీ యగుట

—:(:)—

మార్షలు పెటేను సర్వసేనాధిపత్యం

ఫ్రెంచినావలు నిరుపయోగమైనవి

లండను, నవంబరు 10:—

అడ్మిరలు డార్లను ఆల్జీర్సులో అమెరికా సేనల చేతులలో ఖైదీగా ఉన్నాడని రేడియోలో చెప్పిరి. ఆయన ఉద్యోగం హోదాకు తగినట్లుగా గౌరవంతో అమెరికా సేనాని ఒకరు ఆయనను ఆదరించుచున్నట్లు లండనులో మిత్రమండలి ప్రధాన కార్యాలయంనుంచి అమెరికా ప్రతినిధి తెల్పెను.

మార్షలు పెటేను సర్వసేనాధిపత్యంస్వీకరించుట

లండను, నవంబరు 10:—

ఫ్రెంచి భూ, సముద్ర, విమాన సర్వసేనాధిపత్యమును అడ్మిరలు డార్లనుస్థానే మార్షలు పెటేను వహించినట్లు విచీరేడియో ప్రకటించెను. ఆ యన ఉత్తరాఫ్రికాలో ఉన్న విచీసేనానులకు అడ్మిరలు డార్లనుకు సందేశం బంపుచు "శత్రువును నిరోధించవలెను. ఇదే నాఆజ్ఞ"అని తెలియజేసిరని విచీరేడియో తెల్పెను.

మార్షలు పెటేను తాను సర్వసేనాధిపత్యము వహించినట్లు ప్రకటించుచు ఫ్రెంచి ప్రజ తనయందు విశ్వాసముగల్గి శాంతముతో నుండవలెననిన్ని, తమధర్మమును శిక్షణతో నందరును నిర్వహింప వలెననిన్ని కోరిరి.

ఫ్రెంచి నౌకాబలం నిరుపయోగమైనది

లండన్, నవంబరు 10:—

రాయిటరు నౌకా విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

ఫ్రెంచి నౌకా ఆధిపత్యంగల్గి యున్న అడ్మిరలు డార్లను ఆల్జీర్సులో ఖైదీగా ఉన్నందువల్ల ఫ్రెంచి నౌకాబలం మిత్రమండలిమీద విజృంభించటం మానుకుంటుందని చెప్పవచ్చును. హిట్లరుగూడా స్వప్రయోజనాలకు ఫ్రెంచి నౌకాబలాన్ని ఉపయోగించుకోటానికి అవకాశం లేకుండాపోయింది. ఫ్రెంచి నౌకా శాఖోద్యోగులు ప్రజలు గూడా ఫ్రాంసు గౌరవాన్ని నిలుపుకోవాలంటే యిదేసమయం. ఫ్రెంచినౌకలు అనేక రేవుల్లో చెల్లాచెదరుగా ఉన్నవి. అలెగ్జాండ్రియా రేవులో చాలా నౌకలు నిష్ప్రయోజనంగా ఉన్నవి. ఇప్పటికి 18 మాసములనుంచిన్ని యిక్కడ అనేకకష్టాలు వచ్చినవి. అమెరికనులు కాసబ్లాంకా, ఓరాను రేవులలో ఫ్రెంచి ఓడలను కదలకుండా చేస్తే ఫ్రెంచి నౌకాబలానికి మంచిదెబ్బ తగిలినట్లే.

ఫ్రాంసుకు ఆల్జీరియా ట్యూనిసియాలలో ఉన్న నౌకలు కాకుండా, టులూనులో మూడు యుద్ధనావలు, 8 క్రూయిజర్లు, 25 డిస్ట్రాయర్లు, 26 జలాంతర్గాములు మొదలైనవి ఉన్నవి. అలెగ్జాండ్రియాలో ఒక యుద్ధనావ, నాలుగు క్రూయిజర్లు, మూడు డిస్ట్రాయర్లు ఉన్నవి. డాకరులో ఒక యుద్ధనావ, మూడు క్రూయిజర్లు ఉన్నవి.

ఆంధ్రమహాసభలో చీలికలు

త్వరలో స్థాయిసంఘసమావేశం జరుపవలెనని విజయా సంకల్పము

కాశీ, నవంబరు 11:—

ఆంధ్రమహాసభ అధ్యక్షులు సర్ విజయాగారి క్రిందిప్రకటన గావింపబడుచున్నారు:—

ఆంధ్రమహాసభా వ్యవహారాల సందర్భంలో దురదృష్టవశాత్తూ ఇటీవల మన దేశంలో బయలుదేరిన విభేదాలను గురించి ఆంధ్రపత్రిక సంపాదకీయంలో చేసిన అతిప్రబోధాత్మకమైన వ్యాఖ్యను నేను మిక్కిలి శ్రద్ధతో చదివాను. అకస్మాత్తుగా పుదయించిన ఈ విభేదాలను గురించి నేను మనసు విచారిస్తున్నాను. ఆంధ్రదేశంలోని నా సోదరులందరూ తమతను విభేదాలను విస్మరించి, అందరూ ఏకీభవించి మన ఏకాశయ సిద్ధికై పాటుపడవలసినదని విజ్ఞప్తి చేస్తున్నాను.

రాగల సంవత్సరం ఫిబ్రవరి మాసంలో మన దేశంలో సంచారం చేయటానికి నే నిదివరకు నిర్ణయించుకొనియుంటిని. కాని, ఈమధ్య జరిగిన విచారకరమగు సంఘటనల వల్ల ఇక్కడ నాకున్న పనులను మైతం కట్టిపెట్టి త్వరలో అచ్చటికి బయలుదేరి రాక తప్పదు. అందుచేత దేవికృపాకటాక్షంవల్ల కొన్నివారముల కాలంలోనే నేను ఆంధ్రదేశానికి రానిశ్చయించాను. అక్కడికి వచ్చినప్పుడు ఏదేని కేంద్రస్థలంలో ఆంధ్రమహాసభ స్థాయిసంఘాన్ని సమావేశపరిచి, ఆ సంఘనిర్ణయానికి నేను కట్టుపడగలను. ఈలోపుగా ఆంధ్రసోదరులు స్వల్పవిభేదాలను విడనాడి, ఐకమత్యాన్ని వర్ధిల్ల జేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను. ఐకమత్యంవల్లనే మనం జయించగలమనీ, విభేదాలవల్ల అపజయం తప్పదన్న విషయం జ్ఞప్తియందుంచుకొనవలసినదిగా యావదాంధ్రసోదరులకూ నావిజ్ఞప్తి.

ఉద్యోగుల మార్పులు

ఆర్. గల్లెటి, ఐ. సి. ఎస్. గారు, రినెన్యూబోర్డు కార్యదర్శిగ ఎస్. వై. కృష్ణస్వామిగారి 1 సెల సెలవులో నియమింపబడిరి.

టి. ఎ. జర్గిసు, ఐ. సి. ఎస్. గారు, చెన్నరాష్ట్రం అంకకు రేషనింగు ఆఫీసరుగ నియమింపబడిరి.

ఎం టి. రాజు ఐ. సి. ఎస్. అడిషనలు జిల్లామజిస్టరు నవంబరు 2 నుండి 14 వరకు సెలవొసంగబడిరి.

రాజమండ్రి సబుకలెక్టరు ఖా॥ సా॥ మ. ఇస్మేలుగారు వి. ఆర్కాడుజిల్లా కలెక్టరుగ నియమింపబడిరి.

వి. సుబ్బరాయనుగారు, బళ్లారి జిల్లా పోలీసు సూపర్నెంటు, లేబరు కమిషనరు స్పెషలు అసిస్టెంటుగ నియమింపబడిరి.

ఎ. లక్ష్మీనారాయణ, కె. గోపాల కృష్ణయ్య, టి. సుబ్బయ్యపిళ్లై, జి. రాజగోపాల నాయుడుగార్లు సూపర్వైజర్లు తాత్కాలికంగా అసిస్టెంటు ఇంజనీరులుగ నియమింపబడిరి.

సూళూరుపేట పంచాయతీ రద్దు

నుదరాసు, నవంబరు 10:—

నెల్లూరుజిల్లాలో సూళూరుపేట పంచాయతీ సంఘమును, బళ్లారిజిల్లాలో కొరుగోడు పంచాయతీసంఘమును ప్రభుత్వంవారు రాజకీయకారణములచే రద్దుచేసిరి. చాగంటి సుందరశివరావుగారిని సూళూరుపేటకు, ఇ ఎతిరాజులుగారిని కొరుగోడుకు స్పెషలు ఆఫీసరులుగ నియమించిరి.

పచ్చయప్ప కాలేజి

పచ్చయప్పకాలేజిలో వచ్చే ఏడాది నుండి ఫిజిక్సు ఆనర్సు బి. కాం. పరీక్షతరగతులు ఏర్పాటుచేయబడునని ప్రిన్సిపాలు రా॥ సా॥ డా॥ బి. వి. నారాయణస్వామి నాయుడుగారు కాప్రేడ్యుక్లబు ఉపన్యాసంలో తెలిపిరి.

తూ. గో. జిల్లా బోర్డు స్పెషలు ఆఫీసరు

కాకినాడ, నవంబరు 10:—

తూర్పు గోదావరి జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరు శ్రీ బలుసు బుచ్చి సర్వారాయుడుగారు, కపిలేశ్వరపురం జమీందారు, యీరోజున జిల్లాకలెక్టరునుంచి ఛార్జి పుచ్చుకొనిరి.

సూరతు జిల్లాలో తపాపెట్టెల దొంగతనం

బొంబాయిలో బాంబుప్రేలుడు

పూనా రైల్వేస్టేషనులో టపాసంచుల గదిలో బాంబుప్రేలుడు

(అసోసియేటెడ్ ప్రెస్)

అహమదాబాదు, నవంబరు 11:—

అహమదాబాదులో ప్రేమదర్వాజా చువ్కీవద్ద యీవాళ పొద్దున్న వకబాంబు పేలింది. ఆ దారిని పోతున్నవాని కొకనికి గాయములు తగిలాయి.

టపాపెట్టెల దొంగతనము

సూరతుజిల్లాలో జలలపూరు - చోరాసీ తాలూకాలలో చాలా టపాపెట్టెలను దొంగిలించారు. కొన్నిటిని తగలబెట్టారు రంధ్రంనుంచి వకటపాపెట్టెను తీసుకొనిపోయారు. అది మగదలవద్ద కనబడ్డది. అది కొంతవరకు కాలిపోయివున్నది. జలలపూరు తాలూకాలో ధమహారు పోస్టాఫీసులో కొంతధనమును వకటపాపెట్టెను తీసుకొనిపోయారు.

పోస్టాఫీసుకు నిప్పు

సిలహాటు, నవంబరు 11:—

సిలహాటు పట్టణములో చలీబందరు అనే పేటలోవున్న బ్రాంచి పోస్టాఫీసుకు నిన్న రాత్రి కొందరు నిప్పుపెట్టారు. ఆ యిల్లును, దానిలోవున్న రికార్డులను, సామానులను, పూర్తిగా కాలిపోయాయి. పోలీసువారును, ఏ. ఆర్. పి. వారును వచ్చి మంటల నార్పేశారు.

బాంబుప్రేలుడు

బొంబాయి, నవంబరు 11:—

ఈవాళ సాయంకాలము బొంబాయి నగరములో వకబాంబు పేలింది. వకనికి గాయములు తగిలాయి. అతనిని హాస్పిటలుకు తీసుకొనిపెళ్లారు. అక్కడ అతడు చనిపోయాడు.

ఊరేగింపులు అరెస్టులు

పోలీసుకమీషనరు వుత్తరువు నుల్లంఘించి యీవాళ కొందరు బొంబాయినగరములో పూరేగింపు జరిపారు. పోలీసువారు 19 మందిని అరెస్టుచేశారు.

మరికొందరు మరొక పూరేగింపును జరిపారు. వారు వీధులలో కాంగ్రెసు కేకలు వేశారు. వారిలో 7 మందిని పోలీసువారు ట్రాకు ఎక్సచేంజివద్ద అరెస్టుచేశారు.

రైల్వేస్టేషనులో బాంబు ప్రేలుడు

పూనా, నవంబరు 11:—

ఈ వాళ రాత్రి పూనా రైలుస్టేషనులో టపాసంచులను పార్టుచేసే గదిలో వక టపాసంచిలో యేదో పేలింది. బొంబాయినుంచి పూనా మెయిలు ట్రైయినులో వచ్చిన టపాసంచులుకూడా ఆ గదిలోనే వున్నాయి. ఈ టపాసంచిలో యేదో పేలినందున బొంబాయి టపాసంచులలో వకటి కూడా తగులబడ్డది. అంతలో పైరుయింజను వచ్చి మంటల నార్పేసింది. అందువల్ల ఆగదిలోవున్న తక్కిన సంచులు కాలిపోలేదు.

రెండు సంచులలో మాత్రమే వుత్తరములున్న, పాకెట్లున్న కమిలిపోయాయి.

అనంతపురం జిల్లాబోర్డు అధ్యక్షుని ఎన్నిక

నవంబరు 10:—ప్రభుత్వమువారిచే నామినేటు చేయబడిన జిల్లాబోర్డు సభ్యులను ండి అధ్యక్షుని ఎన్నుకొనుటకు రేపటి 28 వతేది మధ్యాహ్నము నిర్ణయించుచు జిల్లాకలెక్టరుగారు నోటీసులు జారీచేసినట్లు తెలియుచున్నది. అధ్యక్షుని ఎన్నికకు ఇద్దరు మున్సుఫు ప్రయత్నించుచున్నట్లుకూడ తెలిసినది.



ఆంధ్రవర్తకులకు మనవి!

అదితర పండ్లపొడికన్న అన్నివిధముల శ్రేష్ఠమైన బాంబాయ్ డిపోవారి

"భాస్కర్ పండ్లపొడి"

కాపీల్సుకొరకు 0-2-0 తపాలా బిళ్లలు పంపుచు టోకు ధరలకు వివరములకు నేడే వ్రాయుడు విడిపాట్లము 1 కి 0 1-0.

డిస్ట్రిబ్యూటర్స్:—జగదీశ్ అండ్ కంపెనీ, - కాకినాడ.

FINE OPPORTUNITIES OCCUR IN THE ROYAL INDIAN NAVY, THE INDIAN ARMY AND THE INDIAN AIR FORCE FOR

CLERKS & STOREMEN

Minimum pay all grades Rs. 60 p.m. rising in certain cases to Rs. 300 p.m. plus free Food, Clothing and Accommodation, where admissible. Generous expatriation allowance for overseas service.
Rapid promotion possible for efficient men with considerable increases in pay.

INITIAL TERMS OF SERVICE

Duration of War and up to 12 months thereafter subject to proviso that individual's services are so long required.
All candidates must be prepared to serve Overseas if required to do so.

QUALIFICATIONS

Age 17½ to 41 years - Physically fit.
Matriculates or men up to Matriculate standard.
Able to read English and write it legibly.
Previous office experience and ability to use a typewriter desirable.

APPLY TO THE NEAREST TECHNICAL RECRUITING OFFICE

AHMEDABAD—Lal Darwaza, Mirzapur Road.
BALA CANTT.—31, Alexander Road, Near Butchery.
BANGALORE—Cornwallis Barracks, Trinity Road.
BELGAUM—Old Telegraph Office, Bungalow No. 39.
BEZWADA—Congress Office Road, Governorpet.
BOMBAY—Esplanade Maidan (North), Dhobi Talao, Bombay No. 1.
CALCUTTA—3, May Road, Hastings.
CAMPBELLPORE—Opposite Supply Depot.
COIMBATORE—Trichy Road.
DELHI—No. 1, Lothian Road, Kashmere Gate.
HYDERABAD—Bungalow No. 12, Near Bhai Band Club.
JHELUM—Jada Road.
JULLUNDUR CANTT.—1, Cantonment.
KARACHI SADDAR—10/1, Fowler Lines.
LAHORE—22, Davis Road.
LUDHIANA—Sheepshank Road.
LUCKNOW—Eastern Area, Hazratganj.
MADRAS—Pudupet Lines, Pudupet, Mount Road, P.O.
NARAYANGANJ—Tan Bazar Road.
NAGPUR—Assembly Rest House.
PATNA—Exhibition Road.
PESHAWAR CANTT.—Jamrud Road.
POONA—Staunton Road.
QUETTA—C/o The Administrative Commandant.
RAWALPINDI—125, Market Road.
SARGODHA—No. 2, Civil Lines.
SIALKOT—Krishna Lodge, Near Bhed Nala Bridge, Kachehry Road.
TRICHINOPOLY—Madura Road.
TRIVANDRUM—Railway Station Road.

మేము దాన్నిచేయడానికి సహాయం చేస్తాం—అదెంతమంచిదో మాకు తెలుసు



S. 49-460 TL

LEVER BROTHERS (INDIA) LIMITED

యస్. ఐ. రైల్వే స్ట్రైకు

మదురై, నవంబరు 11:—

యస్. ఐ. రైల్వే బండ్లలో ప్రయాణికుల సంఖ్య యిప్పుడు అత్యధికముగా యుండుటన్న కారణమున తిరునెల్వేలి ఫాక్టరీ స్టేషనుదగ్గర మళ్లీ వకఘటన యస్. ఐ. రైల్వే అధికారులు నిశ్చయించియున్నారు.

నేటి నవంబరు 15 వ తేదీనుండి నడుచును. అది రాత్రి 10 గంటలకు సికింద్రాబాదు నుండి బయలుదేరి కాకినాడ వెళ్లును.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.